వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

పెద్దపంజాణి: పెద్దపంజాణి మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ రెడ్డెప్ప అధ్యక్షతన జరిగింది. ఎంపీపీ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మండల విద్యాశాఖ పనితీరుపై వాడీవేడిగా చర్చ జరిగింది. ఎంపీటీసీ కెలవాతి సుబ్రమణ్యం ఎంఈఓలు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాల మధ్య చిచ్చుపెట్టేలా ఎంఈఓలు తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజి, రీ సర్వే డీటీ రమేష్‌బాబు, జెడ్పీటీసీ సుష్మకీర్తి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

పరామర్శ

పుంగనూరు: సోమల మండలంలో వలంటీర్‌గా పనిచేస్తున్న హరీష్‌రాయల్ కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నేత పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి పరామర్శించారు. గురువారం ఆయన బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి హరీష్‌రాయల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు


భోగి మంటలు వేస్తున్న విద్యార్థులు

రామకుప్పం: బగళనత్తం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హెచ్ఎం నాగరాజు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. టీచర్లు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

సదుం: పుంగనూరు జోనల్ అథ్లెటిక్స్‌లో స్థానిక ఎంజేపీ గురుకుల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. 100, 200, 400 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో మహేంద్రనాయుడు మొదటి స్థానం సాధించారని ఆయన చెప్పారు. 800 మీటర్ల పరుగుపందెం, హైజంప్, ట్రిపుల్ జంప్‌లో హర్షవర్ధన్ మూడవ బహుమతి, 1,500 మీటర్ల పరుగుపందెంలో సాత్విక్ మూడవ స్థానం సాధించారని తెలిపారు. ఇతర విభాగాలలో మొత్తం 17 పతకాలు సాధించారని వివరించారు. విద్యార్థులను సిబ్బంది అభినందించారు.


పతకాలు సాధించిన విద్యార్థులతో సిబ్బంది

కర్ణాటక మద్యం స్వాధీనం

పెద్దపంజాణి: కర్ణాటక మద్యాన్ని టీవీఎస్‌లో తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సహదేవి తెలిపారు. గురువారం ఎస్ఐ తన సిబ్బందితో కలసి రాజుపల్లి చెక్‌పోస్టులో వాహన తనిఖీలు నిర్వహించారు. మండలంలోని అప్పినపల్లికి చెందిన గంగాధర్‌రెడ్డి అనే వ్యక్తి కర్ణాటక మద్యం తీసుకొస్తుండగా పట్టుకున్నారు. అతని నుంచి 92 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా

గంగవరం: మండలంలో ఉపాధి పనులకు సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను స్థానిక స్త్రీశక్తి భవన ఆవరణలో డ్వామా పీడీ రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండలంలో 2023 మార్చి నుంచి 2024 మార్చి వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి పనులపై గత నెల రోజులుగా సోషల్ ఆడిట్ నిర్వహించారు. అలా చేపట్టిన నివేదికను సామాజిక తనిఖీ బృందం సభలో పాల్గొన్న పీడీ చేతికి అందజేశారు. ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం వరకూ చేసిన పనులకు సోషల్ ఆడిట్‌లో బయటపడిన అవకతవకలపై చర్చించగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా విధించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి శివయ్య, ఏపీడీ పుంగనూరు రవికుమార్, ఎస్ఆర్పీ బుజ్జి, ఎంపీడీఓ సురేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, ఏపీఓ మురగేష్, సోషల్ ఆడిట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.


సామాజిక తనిఖీ సమావేశంలో పీడీ, అధికారులు

ఎంపీడీఓ తీరుపై సభ్యుల ధ్వజం

గంగవరం: ప్రజాప్రతినిధులు చెప్పిన సమస్యలను పట్టించుకోకపోగా చివరకు ప్రజాప్రతినిధులనే అగౌరవించిన ఎంపీడీఓ సురేష్‌బాబుపై సభ్యులు ధ్వజమెత్తారు. గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓ పనితీరుకు నిరసనగా ఎంపీపీ, జెడ్పీటీసీ సహా సభ్యులంతా సమావేశాన్ని వాకౌట్ చేశారు. దీంతో కోరం లేక సమావేశం నేటికి వాయిదా పడింది.


ఎంపీడీఓను నిలదీస్తున్న సభ్యులు


పలమనేరు పట్టణ వ్యూ

నాటి పల్లవులు పాలించిన
పల్లవన్ ఏరే నేటి పలమనేరు

- విద్య, వైద్య కేంద్రంగా పలమనేరు
- పాడి పరిశ్రమ అభివృద్ధితో మిల్క్‌సిటీగా పేరు

పలమనేరు: గతంలో పలమనేరు ప్రాంతాన్ని పల్లవులు పాలించారు. పల్లవులు నిర్మించిన చెరువు గల ప్రాంతాన్నే పల్లవన్ ఏరుగా పెట్టారు. తమిళంలో ఏరి అనగా చెరువు అని అర్థం. పల్లవుల చెరువుగా దీనిపేరు కాలక్రమేనా పలనేరి, పలమనేరుగా మారింది. పలమనేరు వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టే దీన్ని పేదవాని ఊటీ అంటారు. నాటి బ్రిటీష్ అధికారులు దీన్ని వేసవి విడిదిగా వాడుకున్నారు. నాడు బ్రిటీషర్లు నిర్మించిన ఎన్నో భవనాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇక్కడి ప్రజలకు వ్యవసాయం జీవనాధారం. పట్టుపురుగుల పెంపకంలో పలమనేరు రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉంది. ఇక్కడ లక్షకుపైగా పాడి ఆవులు న్నాయి. పడమటి మండలాల్లో ఎక్కువగా పూలు, టమాటాతోపాటు ఇతర కూరగాయల సాగు ఎక్కువగా ఉంది. అందుకే పలమనేరును మిల్క్‌సిటీ, సిల్క్‌టౌన్, స్మెల్‌టౌన్‌గా పిలుస్తారు. ఇక కౌండిన్య అభయారణ్యంలో ఏనుగులున్నాయి.


పలమనేరు ఫరాగ్ మిల్క్ డెయిరీ

నాణ్యమైన విద్యకు పెట్టింది పేరు మదర్‌థెరీసా

పట్టణ సమీపంలోని మదర్‌థెరీసా ఇంజినీరింగ్ కళాశాల ఈ ప్రాంత విద్యార్థులకు ఉపాధినిచ్చే కల్పతరువులా మారింది. ఈ కళాశాలలో ఇప్పటికే వేలాదిమంది ప్రాంగణ ఎంపికల్లో పలు కంపెనీల్లో ఉద్యోగాలను పొందారు. 2001లో 230 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు అన్ని కోర్సుల్లో కలిపి 6వేల మంది విద్యనభ్యసిస్తున్నారు. ఈ కళాశాల జిల్లాలోనే ప్రముఖ విద్యాసంస్థగా అవతరించింది. 2024లో 60 కంపెనీలు 515మందికి ఉద్యోగాలను కల్పించాయి. ఇక్కడి హాస్టల్‌లో 1,000 మందికిపైగా విద్యార్థులు ఉంటూ చదువుకుంటున్నారు. సెక్యూరిటీ పరంగా 500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో ఈ కళాశాల జిల్లాలోనే తలమానికంగా నిలుస్తోంది. అన్ని విద్యాసంస్థల నిర్వహణకు కళాశాల కరస్పాండెంట్ డా. రవీంద్రబాబు, చైర్మన్ ఎమ్మార్ సునీల్, డైరెక్టర్ ఎం.రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడీలు, మూడొందల మంది అధ్యాపకులు, మరో 300 మంది బోధనేతర సిబ్బంది కృషి ఉంది.


మదర్ థెరీసా కళాశాల క్యాంపస్

మొట్టమొదటి ఐవీఎఫ్ ఆస్పత్రి వియ్ కేర్..

పట్టణంలోని మొట్టమొదటి సారిగా సంతాన సాఫల్య కేంద్రాన్ని డా.ఖలీలుల్లా, డా.అంజుమున్నీసా ఇక్కడి ఎంబీటీ రోడ్డులో ప్రారంభించారు. తల్లి దండ్రులుగా మారాలనుకున్న భార్యాభర్తల కోరికను వీరు నిజం చేస్తున్నారు. జిల్లాలోని పెద్దపట్టణాలకు దీటుగా ఇక్కడ అన్ని రకాల అత్యాధునిక సేవలు అందుబాటులో ఉన్నాయి. ఐవీఎఫ్‌లో తొలి ప్రయత్నంలోనే సంతానాన్ని కల్పించడం ఇక్కడి ప్రత్యేకత. ఇక్కడ ఐయూఐ డోనర్, ఎంబ్రియో ఫ్రీజింగ్, స్పెర్మ్ ఫ్రీజింగ్, డోనర్ ఎగ్‌ఫ్రీజింగ్ సౌకర్యాలు, ఉత్తమమైన చికిత్స అందుబాటులో ఉన్నాయి. దీంతోపాటు అడ్వాన్స్‌డ్ టెక్నిక్ లేటెస్ట్ మిషన్ సదుపాయం కలదు.


డా. ఖలీలుల్లా

రాణిస్తున్న మధు, శ్రీవాణి విద్యాసంస్థలు...

పట్టణంలో గత మూడు దశాబ్దాలుగా గ్రామీణ పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను ఈ కళాశాలలు అందిస్తున్నాయి. కళాశాల చైర్మన్ కె.క్రిష్ణమూర్తిరెడ్డి ఎందరో పేద పిల్లలకు ఉచితంగానే విద్యను సైతం అందిస్తున్నారు.

క్రమశిక్షణకు మారుపేరు శ్రీచైతన్య, ఎంవీఆర్ కళాశాలలు...

పట్టణంలోని శ్రీచైతన్య, ఎంవీఆర్ కళాశాలలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నాయి. కళాశాల నిర్వాహకులు ఎంవీఆర్ రెడ్డి, కిశోర్‌కుమార్, ప్రమోద్‌కుమార్, ప్రిన్సిపల్ లక్ష్మీసుధ విద్యార్థుల అభ్యున్నతికి నిత్యం కష్టపడుతున్నారు.

పేదలకు ఉచిత వైద్యం రత్నక్క సొంతం...

చదివింది ఐదో తరగతి. కానీ చేస్తున్న వ్యాపారం కోట్లల్లోనే. తాను చదువుకునేందుకు పడిన ఇబ్బంది ఈతరం పిల్లలకు రాకూడదని భావించి తన తండ్రి ఆస్తిని పట్టణంలోని డిగ్రీ కళాశాలకు ధారాదత్తం చేసిన ఘనత రత్నారెడ్డికే దక్కింది.

ఉత్తమ రైతు గోవిందురెడ్డి...

బేరుపల్లికి చెందిన గోవిందురెడ్డి జాతీయ స్థాయిలో ఉత్తమ రైతుగా నిలిచారు.


గోవిందురెడ్డి